

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ

9 నవంబరు 2022 బుధవారం - అమరావతి

సంపుటి : 1 సంచిక : 259

తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం ఆంధ్రప్రదేశ్‌లో జరిగే రేషన్ బియ్యం కుంభకోణాన్ని వెలుగులోకి తెచ్చారు. పేదల బియ్యాన్ని పందికొక్కుల్లా బొక్కేస్తున్న వైసీపీ గ్యాంగ్ గుట్టు రట్టు చేశారు. బియ్యం దిగుబడులు, ఎగుమతుల వాస్తవ లెక్కలను సమాచార హక్కు ద్వారా సేకరించి బహిర్గతం చేశారు. ఈ కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

## దేశంలోనే అతిపెద్ద
# బియ్యం కుంభకోణం



- పేదల బియ్యం పందికొక్కుల్లా బొక్కేస్తున్న వైసీపీ గ్యాంగ్
- ఖతర్నాక్ కారుమూరి, దోపిడీకి ద్వారం.. ద్వారంపూడి
- బియ్యం దిగుబడి పెరగపోయినా పెరిగిన ఎగుమతులు
- 2018-19లో బియ్యం దిగుబడి 82.30 లక్షల టన్నులు
- 2020-21 నాటికి 78.90 లక్షల టన్నులకు తగ్గిన దిగుబడి
- 2018-19లో బియ్యం ఎగుమతులు 18.09 లక్షల టన్నులు
- 2021లో 31.51 లక్షల టన్నులకు, 2022లో 48.26 లక్షల టన్నులకు ఎలా చేరాయి?
- విదేశాలకు ఎగుమతి చేస్తున్న రేషన్ బియ్యం
- 5.70 లక్షల టన్నుల కేంద్రం రేషన్ బియ్యం మాయం
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం

4,5

## రాష్ట్రానికి
## పట్టిన గ్రహణం
# జగన్‌రెడ్డి

- దీన్ని వదిలించుకుంటేనే సుఖశాంతులు
- సీఐడీ కేసుల్లో ఒక్క చార్జిషీటు కూడా వేయలేదు
- సీఎం పదవికి జగన్ తగరని సుప్రీం వ్యాఖ్యలు స్పష్టం
- కక్షపూరిత రాజకీయాలకు సుప్రీం కోర్టును వాడుకోవడం దుర్మార్గం
- నైతిక విలువలుంటే తక్షణమే జగన్ రాజీనామా చేయాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



6

## దళితుల
## ఓట్లతో అధికారంలోకి వచ్చి
# వారినే నట్టేట ముంచిన జగన్

- మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు



7


# మహాపురుషుడి మైలురాళ్లు



స్వాతంత్ర్య సమరయోధునితో
సుభాష్ చంద్రబోస్ విజయవాడ
వచ్చినప్పుడు ఆయన చిత్రం గీసి
స్వయంగా అందించి మన్ననలు
పొందారు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్




ఆడపడుచులకు
స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన
సమజీవనం కలిగించాలన్నదే
తెలుగుదేశం ఆశయం
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : హజ్ యాత్రకు సాయం పెంపు
124
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
ఎటువంటి సాయం
పెంచలేదు. ఒక ఏడాది
పూర్తిగా సాయం
నిలిపివేశారు.
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# దేశంలోనే అతిపెద్ద బియ్యం కుంభకోణం

- పేదల బియ్యం పందికొక్కుల్లా బొక్కేస్తున్న వైసీపీ గ్యాంగ్
- ఖతర్నాక్ కారుమూరి, దోపిడీకి ద్వారం.. ద్వారంపూడి
- బియ్యం దిగుబడి పెరగపోయినా పెరిగిన ఎగుమతులు
- 2018-19లో బియ్యం దిగుబడి 82.30 లక్షల టన్నులు
- 2020-21 నాటికి 78.90 లక్షల టన్నులకు తగ్గిన దిగుబడి
- 2018-19లో బియ్యం ఎగుమతులు 18.09 లక్షల టన్నులు
- 2021లో 31.51 లక్షల టన్నులకు, 2022లో 48.26 లక్షల టన్నులకు ఎలా చేరాయి?
- విదేశాలకు ఎగుమతి చేస్తున్న రేషన్ బియ్యం
- 5.70 లక్షల టన్నుల కేంద్రం రేషన్ బియ్యం మాయం
- 2020-21లో దిగుబడి 78.90 లక్షల టన్నులైతే సేకరణ 82.75 లక్షల టన్నులు
- జగన్ రెడ్డి బియ్యం బకాసురుల దొంగలెక్కలపై సీబీఐ విచారణ చేయాలి
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం

అమరావతి, నవంబరు 8(చైతన్యరథం): ఖతర్నాక్ కారుమూరి, దోపిడీకి ద్వారం.. ద్వారంపూడి అని తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం దుయ్యబట్టారు. వారి అధ్వర్యంలో రాష్ట్రంలో బియ్యం మాఫియా రాజ్యమేలుతోందని మండిపడ్డారు. దేశంలోనే అతిపెద్ద బియ్యం కుంభకోణం రాష్ట్రంలో చోటుచేసుకుందన్నారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించి అక్రమార్కుల్ని బజారు కీడ్చి బోనెక్కించి బొక్కలో తోయాలని చెప్పారు. అంత వరకు తెలుగుదేశంపార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడారు. అయన మాటలు యథాతథంగా...

జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలన మొత్తం స్కాముల తోనే నడిచింది. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి స్కాములతో పాలనంతా సాగింది. ఇప్పుడు పేదోడి రేషన్ బియ్యాన్ని సైతం పక్కదారి పట్టించి కుంభకోణానికి తెరలేపారు. పేదల పొట్టగొట్టి జేబులు నింపుకుంటున్నారు. ఎవడి జేబు ఎలా కొట్టేయాలా? తన జేబులు ఎలా నింపుకోవాలా? అనే ఆలోచనే తప్ప, పేదలు ఎలా పోయినా, వారు ఆకలితో అలమటించి చచ్చినా పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో జరుగుతున్న బియ్యం కుంభకోణానికి ఇద్దరు రథసారధులున్నారు. వాస్తవానికి వారిద్దరినీ బియ్యం బకాసురులు అనాలి. ఒకరు 'ఖతర్నాక్ కారుమూరి'. పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు గురించి తెలిసిన వారు, దగ్గర నుంచి చూసిన వారు అతన్ని ముద్దుగా కంత్రీ కారుమూరి, ఖతర్నాక్ కారుమూరి అని పిలుచుకుంటారు. ఎందుకంటే అతని పనులన్నీ అంత ఖతర్నాక్‌గా ఉంటాయి.



రెండో వ్యక్తి సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ ద్వారంపూడి భాస్కర్‌రెడ్డి కుమారుడు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి. 'దోపిడీకి ద్వారం.. ద్వారంపూడి'. ఇంకా చెప్పాలంటే దోపిడీకి సింహద్వారం లాంటి వ్యక్తి. ఎందుకంటే, ఎక్కడ ఏం దోచుకోవాలో, ఎలా దోచుకోవాలో దానికి సింహద్వారాలు ఏర్పాటు చేస్తుంటారు. అందుకే రెండో బియ్యం బకాసురుడు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి. జగన్‌రెడ్డి సారధ్యంలో ఈ ఇద్దరు బియ్యం బకాసురులు రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసి కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తూ వేల కోట్లు జగన్‌రెడ్డి ఖజానాకు తరలిస్తున్నారు.

### పంట దిగుబడి తగ్గితే ఎగుమతులు ఎలా పెరిగాయి?

రాష్ట్రంలో ధాన్యం దిగుబడులు పెరిగిపోతున్నాయంటూ ద్వారంపూడి చెప్పిన మాట శుద్ధ అబద్ధం. కేంద్ర ప్రభుత్వ రికార్డుల్ని పరిశీలిస్తే ఆ విషయం స్పష్టంగా అర్ధమవుతుంది. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటస్టిక్స్ వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బియ్యం దిగుబడులు ఈవిధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| 2015-16లో | 74.90 లక్షల టన్నులు |
| 2016-17లో | 74.50 లక్షల టన్నులు |
| 2017-18లో | 81.70 లక్షల టన్నులు |
| 2018-19లో | 82.30 లక్షల టన్నులు |
| 2019-20లో | 86.60 లక్షల టన్నులు |
| 2020-21లో | 78.90 లక్షల టన్నులు |

2021-22కి సంబంధించి అంచనాల ప్రకారం సుమారు 89 లక్షల టన్నులు

ఈలెక్కల ప్రకారం 2018-19లో బియ్యం దిగుబడులు 82.30లక్షల టన్నులుంటే, 2020-21 నాటికి 78.90 లక్షల టన్నులకు తగ్గింది. అంటే 3.40 లక్షల టన్నులు తగ్గింది. దిగుబడులు పెరిగాయని ద్వారంపూడి చెప్పిన లెక్కలు పచ్చి అబద్ధమని తేలింది.

2021-22కి సంబంధించి అంచనాల ప్రకారం 89 లక్షల టన్నుల ధాన్యం దిగుబడులున్నాయి. తద్వారా గతంతో పోల్చినపుడు పెద్దగా పెరుగుదల ఏమీ లేదని స్పష్టమవుతోంది. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చెప్పిన విధంగా ఎక్కడా ఆంధ్ర రాష్ట్రంలో బియ్యం దిగుబడులు గణనీయంగా పెరగలేదు. కానీ,ఏపీ నుంచి, మరీ ముఖ్యంగా కాకినాడ పోర్టు నుంచి ఇతర దేశాలకు బియ్యం ఎగుమతులు ఎలా పెరిగాయో ఈ బియ్యం బకాసురులు సమాధానం చెప్పాలి.

ఎగుమతుల పరంగా చూస్తే.. 2018-19లో కాకినాడ పోర్టు ద్వారా 18,09,274 టన్నుల బియ్యం ఎగుమతి చేశారు. 2020-21 నాటికి 31.51 లక్షల టన్నులకు చేరుకున్నాయి. 2021-22నాటికి అమాంతం 48.26లక్షల టన్నులకు చేరాయి. పంట దిగుబడులు పెరగకుండా ఎగుమతులు మాత్రం పెరిగిపోతున్నాయి. ఇది ఎలాసాధ్యం? రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించడం వలన కాదా? తెలంగాణ, ఛత్తీస్ గఢ్ బియ్యం కూడా కాకినాడ పోర్టు నుంచే ఎగుమతి చేస్తున్నారంటూ గతంలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి చెప్పారు. ఆ కోణంలో కూడా తాము పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్ గఢ్ మూడు రాష్ట్రాలు కలిపి బియ్యం దిగుబడులు 2018-19లో 2.14 కోట్ల టన్నులుండగా, 2020-21కి 2.27 కోట్ల టన్నులకు పెరిగాయి. అంటే 13 లక్షల టన్నులు(5.80 శాతం)పెరిగాయి. కానీ, కాకినాడ కేంద్రంగా బియ్యం ఎగుమతులు మాత్రం 2018-19తో పోలిస్తే 2020-21లో 42.5శాతం పెరిగాయి. అంటే, మూడు రాష్ట్రాల బియ్యం దిగుబడులు మొత్తం కలిపినా 2018-19కి 2020-21తో పోలిస్తే కేవలం 5.80 శాతం పెరుగుదల నమోదు కాగా, అదే కాలానికి కాకినాడ పోర్టు ద్వారా బియ్యం ఎగుమతులు మాత్రం

(మిగతా వివరాలు 5వ పేజీలో)

## బియ్యం ఎగుమతులు పెరగడం వెనక భారీ కుంభకోణం

గతంలో బియ్యం బకాసురులు చేస్తున్న అక్రమాలను, కాకినాడ పోర్టు కేంద్రాంగా చేస్తున్న అక్రమ ఎగుమతులను బట్టబయలు చేశాం. అమాంతంగా బియ్యం ఎగుమతులు పెరగడం వెనుక భారీ కుంభకోణం ఉందని చెబితే, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మీడియా ముందుకొచ్చి ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో ధాన్యం దిగుబడులు పెరిగాయని, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో దిగుమతులు పెరగడంతో పెద్ద ఎత్తున రైల్వే వ్యాగన్లలో కాకినాడ పోర్టుకు తరలించి ఎగుమతులు చేస్తున్నారంటూ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేశారు. కానీ, ద్వారంపూడి చెబుతున్న మాటలకు విరుద్ధం గా కేంద్ర ప్రభుత్వ నివేదికలున్నాయి. అంతే కాకుండా గత కొంత కాలంగా పేపర్లలో వచ్చే ప్రధాన వార్తల్ని చూస్తే పేదల బియ్యం పక్కదారి, రేషన్ వాహనాల్లోనే నగదు బదిలీ, ఓడలెక్కుతున్న పేదల బియ్యం, రైతు పేరుతో కోట్లు స్వాహా వంటి శీర్షికలు ప్రతి రోజు దర్శనమిస్తూనే ఉన్నాయి.

# దేశంలోనే అతిపెద్ద బియ్యం కుంభకోణం

8 రెట్లు పెరిగి, 42.50శాతం పెరుగుదల నమోదు చేయడం జరిగింది. ఈ అద్భుతం ఎలా సాధ్యం? పేద వాడి రేషన్ బియ్యాన్ని మింగడం వల్ల కాదా అని ఈ ఇద్దరు బియ్యం బకాసురులు, వారిని నడిపిస్తున్న జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.

2018-19కి, 2021-22కి పోల్చి చూస్తే మూడు రాష్ట్రాలు కలిపి బియ్యం దిగుబడులు 12.96 శాతం పెరిగితే,అదే కాలానికి కాకినాడ పోర్టు ద్వారా బియ్యం ఎగుమతులు మాత్రం 62 శాతం పెరిగాయి. అంటే, బియ్యం దిగుబడుల పెరుగుదల శాతం కంటే 5 రెట్లు ఎక్కువ. ఈ విధంగా, దిగుబడులు తక్కువ, ఎగుమతులు ఎక్కువగా ఉన్నాయి. ఇలా ఎగుమతి చేస్తున్న బియ్యం ఆకాశం నుంచి ఊడి పడ్డాయా? ఈ బియ్యం బకాసురులు చెబుతున్నట్లు ఆంధ్రా, తెలంగాణ, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లో ఎక్కడా వారు చెప్పిన స్థాయిలో పంట దిగుబడులు పెరగలేదు. కానీ, ఎగుమతులు మాత్రం 5-8 రెట్లు పెరిగాయి. ఈ పెరుగుదలకు కారణం బియ్యం బకాసురులు బొక్కేసిన రేషన్ బియ్యమే.

## దొంగ బిల్లులతో ఖజానాకు కన్నం

పొలాలు లేకపోయినా,పంట పండించకున్నా వారి పేరుతో బిల్లులు పెట్టి డబ్బులు వసూల్ చేస్తున్నారని, దొంగ బిల్లులతో రూ.146 కోట్లు దోచేశారని సాక్షాత్తు సివిల్ సప్లయిస్ కమిషనర్ వీరపాండ్యన్ ఈ మధ్యనే అన్ని జిల్లాల కలెక్టర్లకు లేఖ రాసి, ఆ డబ్బును తిరిగి వసూలు చేయాలని ఆదేశించారు.

కాకినాడ పోర్టు నుండి బియ్యం ఎగుమతుల అసాధారణ పెరుగుదల వివరాలను పరిశీలిస్తే

| | |
|---|---|
| 2015-16లో | 19.41 లక్షల టన్నులు |
| 2016-17లో | 20.42 లక్షల టన్నులు |
| 2017-18లో | 21.71 లక్షల టన్నులు |
| 2018-19లో | 18.09 లక్షల టన్నులు |
| 2020-21లో | 31.51 లక్షల టన్నులు |
| 2021-22లో | 48.26 లక్షల టన్నులు |

ఎగుమతి అయ్యాయి.

దేశంలో కాకినాడ పోర్టు, ముంద్రా పోర్టు నుంచి మాత్రమే బియ్యం ఎగుమతులు ఎక్కువగా జరుగుతాయి. ముంద్రా పోర్టు నుంచి 2018-19లో 13.59 లక్షల టన్నులు, 2021-22 నాటికి 18.58 లక్షల టన్నులకు చేరుకున్నాయి. అంటే 26 శాతం మాత్రమే ఎగుమతుల పెరుగుదల నమోదైంది. కానీ, కాకినాడ పోర్టులో 2018-19లో 18.09 లక్షల టన్నులు, 2021-22కి ఏకంగా 48.26 లక్షల టన్నులకు ఎలా పెరిగింది? ఈ పెరుగుదల అసాధారణమే కదా? అకస్మాత్తుగా కనిపిస్తున్న ఈ పెరుగుదల బియ్యం బకాసురుల రేషన్ బియ్యం దోపిడీ వల్ల కాదా? త్వరలోనే కేంద్ర విజిలెన్స్ కు కూడా ఈ వివరాలన్నీ పంపిస్తాం.

## అక్రమార్కుల అంతు తేల్చడం తథ్యం

బియ్యం వ్యాపారం చేయడం తప్పుకాదు. ఎగుమతులు చేయడమూ తప్పు కాదు. న్యాయ బద్ధంగా బియ్యం ఎగుమతులు చేసే వ్యాపారస్తులను తాము ఎంత మాత్రమూ తప్పుపట్టడం లేదు. ద్వారంపూడిలా పేదల బియ్యాన్ని అక్రమంగా, అడ్డదారుల్లో విదేశాలకు అమ్ముకోవడాన్ని మాత్రమే ప్రశ్నిస్తున్నాం. ఇలాంటి అవినీతి పరుడి కుటుంబం రైస్ మిల్లందరికీ నాయకత్వం వహించడం వారి దురదృష్టం.

ఈ ద్వారంపూడి కుటుంబం కారణంగా, నిజాయితీగా బియ్యం వ్యాపారం చేసుకునే వారిపై కూడా అవినీతి మరక అంటుకుంటోందని రైస్ మిల్లర్లు తెలుసుకోవాలి. రాష్ట్రంలో జరుగుతున్న బియ్యం మాఫియాపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే. బియ్యం అక్రమాలపై తక్షణమే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి స్పందించాలి. ఈ బియ్యం కుంభకోణంపై సీబీఐ విచారణకు ఆదేశించే దమ్ము జగన్ రెడ్డికి ఉందా? విచారణ జరిపించి అక్రమార్కులను కటకటాల్లోకి పంపే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని కొమ్మారెడ్డి పట్టాభిరాం హెచ్చరించారు.

## ఛత్తీస్ గఢ్ నుంచి ఆ స్థాయిలో బియ్యం రావడంలేదు

ఛత్తీస్ గఢ్ రాష్ట్రం నుండి రైల్వే వ్యాగన్ల ద్వారా పెద్ద మొత్తంలో బియ్యం చేరుతుండడంతో కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతులు పెరుగుతున్నాయని ద్వారంపూడి గతంలో ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేశారు. కానీ, రైళ్లలో కాకినాడకు వస్తున్న బియ్యం వివరాలను ఆర్టీఐ ద్వారా సేకరించగా, ఛత్తీస్ గఢ్ నుంచి 2020-21లో 9.90 లక్షల టన్నుల బియ్యం మాత్రమే వచ్చాయి.

అదే సంవత్సరం కాకినాడ పోర్టు నుంచి 31.51 లక్షల టన్నులు ఎగుమతి అయ్యాయి. 2021-22లో ఛత్తీస్ గఢ్ నుంచి కాకినాడ పోర్టుకు రైల్వే వ్యాగన్ల ద్వారా వచ్చిన బియ్యం 11.06 లక్షల టన్నులు కాగా, ఎగుమతి అయినవి 48.26 లక్షల టన్నులని తేలింది. ద్వారంపూడి చెప్పేవి తప్పుడు లెక్కలని తేలిపోయింది. కాకినాడ పోర్టు నుంచి ఎగుమతి అయ్యే బియ్యం మొత్తం దొంగిలించిన రేషన్ బియ్యం అని అర్థమవుతోంది.

## కేంద్రం ఇచ్చిన బియ్యాన్నీ బొక్కేశారు

కేంద్రం ప్రతి సంవత్సరం రాష్ట్రానికి రేషన్ బియ్యం సరఫరా చేస్తోంది. 2019-20 నుంచి 2022 జూన్ వరకు రాష్ట్రానికి 62,05,788 టన్నుల బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడానికి ఇచ్చింది. ఇందులో 5.70 లక్షల టన్నుల బియ్యం లెక్కలు తేలలేదని పార్లమెంటులో స్వయంగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ కుండ బద్దలుగొట్టారు.

ఈ విధంగా బియ్యం మాయం చేయడమే కాకుండా పేదలకు చేరాల్సిన కేంద్ర రేషన్ బియ్యాన్ని కిలో రూ.7-10కి బియ్యం మాఫియా దళారులు కొనుగోలు చేసి కాకినాడ పోర్టు ద్వారా అధిక లాభాలకు విదేశాలకు తరలిస్తున్నారు. ఈ మధ్య కాలంలో బియ్యం అమ్మకాల్లో వచ్చిన తేడాలతో గుంటూరు జిల్లాలో ఒక వ్యక్తిని అతి కిరాతకంగా హత్య చేసింది ఈ బియ్యం మాఫియాయే. కేంద్రం ఇచ్చే రేషన్ బియ్యాన్ని పేదలకు చేరనీయకుండా తక్కువ ధరకు కొనుగోలు చేసి, అసలు పంచ కుండా పక్కదారి పట్టించి కాకినాడ కేంద్రంగా ఎగుమతి చేస్తున్నారనే విషయం సుస్పష్టం.

## యుద్ధానికి సిద్ధమవుదాం

### డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, నవంబరు 8(చైతన్యరథం): రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఇది చారిత్రక అవసరమని చెప్పారు. అందు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపు ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నరసరావుపేట కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు అధికార వైసీపీతో ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉండాలని అరవింద బాబు పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

రియల్ టైం స్ట్రేటజీ కో-ఆర్డినేటర్ గుంటుపల్లి శ్రీదేవి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము, హెచ్ఆర్డీ డైరెక్టర్ వల్లపు నాగేశ్వరావు, పార్టీ నరసరావుపేట మండల అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు, రొంపిచర్ల మండల అధ్యక్షులు వెన్న బాలకోటిరెడ్డి, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు పూదోట సునీల్, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు పంగులూరి ఆంజనేయులు చౌదరి, రాష్ట్ర మైనార్టీ నాయకులు మన్నన్ షరీఫ్, మీరావాలి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ్ శ్రీ, లీగల్ సెల్ అధ్యక్షుడు చెన్నుపాటి నాగేశ్వరరావు, లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలీ బాష, సంఘం డెయిరీ మాజీ డైరెక్టర్ మక్కెన అంజనేయులు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పొనుగోటి శ్రీనివాసరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జల్లిపల్లి శేషమ్మ, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు మాబు, నాయకులు బొడ్డపాటి,మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, కొల్లి వెంకటేశ్వర్లు, కడియాల తాండవ కృష్ణ, అబ్బూరి శ్రీనివాసరావు, ముప్పాళ్ళ నాగేశ్వరావు, గాడిపర్తి సురేష్, చితిరాల బాలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పట్టిన గ్రహణం జగన్‌రెడ్డి

- దీన్ని వదిలించుకుంటేనే సుఖశాంతులు
- సీఐడీ కేసుల్లో ఒక్క చార్జిషీటు కూడా వేయలేదు
- సీఎం పదవికి జగన్ తగరని సుప్రీం వ్యాఖ్యలు స్పష్టం
- కక్షపూరిత రాజకీయాలకు సుప్రీం కోర్టును వాడుకోవడం దుర్మార్గం
- నైతిక విలువలుంటే తక్షణమే జగన్ రాజీనామా చేయాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



అమరావతి, నవంబరు 8(చైతన్యరథం): రాష్ట్రానికి మూడున్నరేళ్ల క్రితం జగన్ అనే గ్రహణం పట్టిందని, దీన్ని వదిలించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్ గ్రహణం వదిలితేనే రాష్ట్రానికి సుఖశాంతులు. సార్థ్యంలో నడుస్తున్న వైసీపీ ప్రభు త్వం లజ్జావిహీనంగా, నిస్సిగ్గుగా వ్యవహరిస్తోంది. సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి "మీ రాజకీయ కక్షల్లో మేం భాగస్వాములం కాలేం. మీరు మా దగ్గరకు రావొద్దు. మీ రాజకీయ ప్రతీకారంలోకి మమ్మల్ని లాగవద్దు"అని చేసిన వ్యాఖ్యలతో జగన్‌రెడ్డికి ఏమాత్రం నైతికవిలువలున్నా తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి. ఇటువంటి సందర్భంలో ముఖ్యమంత్రి పదవిలో నీలం సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్), నారా చంద్రబాబు వంటి వాళ్లు ఉంటే సీఎం పదవికి రాజీనామా చేసేవాళ్లు. మీకు నిజంగా నైతిక విలువలుంటే ఎవరైనా పారదర్శకంగా పరిపాలించే నాయకులను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టి, తక్షణమే రాజీనామా చేయాలి. జగన్ ప్రభుత్వం పూర్తిగా రాజకీయ కక్షలకు పాల్పడుతోంది. 2012లో జగన్ రెడ్డిపై ఉన్న సీబీఐ కేసుల్లో బెయిల్ కోసం సుప్రీంకోర్టుకు వెళ్లిన సమయంలో సుప్రీం ధర్మాసనం "ఇంత తక్కువ సమయంలో ఇంత ఎక్కువ డబ్బులు ఇతనికి ఎలా వచ్చాయో చాలా లోతుగా సునిశితంగా దర్యాప్తు చేయండి" అని చేసిన వ్యాఖ్యలతో జగన్ రెడ్డి రాజకీయంగా పతనమయ్యారు.

**కక్షపూరిత రాజకీయాలకు అనుబంధ సంస్థగా సీఐడీ**

జగన్మోహన్‌రెడ్డి తన వ్యక్తిగత కక్షపూరిత రాజకీయాలు చేసేందుకు ఏపీ సీఐడీ సంస్థను వైసీపీ అనుబంధ సంస్థలా వాడుకుంటున్నారు. సీఐడీ చీఫ్ ఈ అనుబంధ సంస్థకు పెద్దలా వ్యవహరిస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో అరెస్టులకు పాల్పడిన ఏ ఒక్క కేసులోనూ ఒక్క చార్జిషీటు కూడా వేయలేదు. కేవలం ప్రతిపక్ష నాయకులను, కార్యకర్తలను వేధించడానికి సీఐడీని జగన్ తన జేబు సంస్థలా వాడుకుంటున్నారు. జగన్‌రెడ్డి డైరెక్షన్‌లో సీఐడీ పని చేస్తోంది. జగన్ పాలనలో సీఐడీ పోలీసులు అర్ధరాత్రే అరెస్టులకు పాల్పడుతున్నారు. అచ్చెన్నాయుడు అరెస్టు మొదలు ఇటీవల అయ్యన్నపాత్రుడు వరకు మొత్తం అర్ధరాత్రి అరెస్టులే. సీఐడీ పోలీసులు చీకటి రాక్షసుల్లా వ్యవహరిస్తున్నారు.

**జగన్ నీకు జీసస్ పేరెత్తే అర్హత లేదు**

జగన్‌రెడ్డి నోరెత్తితే ఆ దేవుడి దయతో అని అంటారు. జగన్‌రెడ్డి నమ్ముకున్నది కరుణామయుడు జీసస్‌ని. జీసస్ నిన్ను కక్ష, కార్పణ్యంతో బ్రతకమని చెప్పాడా జగన్‌రెడ్డి? కక్షపూరిత రాజకీయాలు, హత్యారాజకీయాలు చేయమని చెప్పాడా? నీ మనసులోని ఫ్యాక్షనిస్టుని జీసస్‌పేరు చెప్పి కప్పిపుచ్చుకోవా లనుకోవడం దుర్మార్గం. నీకు జీసస్ పేరెత్తే అర్హత లేదు. ఇంకెప్పుడూ దేవుడి దయ అనొద్దు. సజ్జల దయ, వైసీపీ దయ అని అంటే బాగుంటుంది.

**భావితరాలకు ఏం సందేశం ఇస్తున్నారు జగన్?**

మీ కక్షపూరిత రాజకీయాలు, కోర్టులు వేసే మొట్టికాయలు, చెంపదెబ్బలుతో భావితరానికి ఏం సందేశం ఇస్తున్నారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. మీ పాలనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చెప్పిన విధంగా పరిపాలన ఎక్కడాకనిపించడం లేదు. వైసీపీ ప్రభుత్వంలో పారదర్శకత, చట్టబద్ధత పూర్తిగా కనుమరుగయ్యాయి. ప్రజాస్వామ్యాన్ని వైసీపీ నాయకులు ఖూనీ చేశారు. ఇలాంటి పరిపాలన చూసి భావితరాలు ఏం నేర్చుకోవాలి? రానున్న తరాల భవిష్యత్తు ఎలా ఉండాలి?

**జగన్ గ్రహణాన్ని సీబీఐ ఎలా ఛేదిస్తుందో చూడాలి**

వివేకానందరెడ్డి హత్య కేసును జగన్ గ్రహణం పట్టిపీడిస్తోంది. హత్య కేసును ముందుకు కదలకుండా ఎక్కడికక్కడ ఆటంకాలు సృష్టిస్తోంది. సీబీఐ అధికారులను బెదిరించడం, తప్పుడు కేసులు పెట్టి వేధించడం చేస్తోంది. హంతకులెవరో సీబీఐ చెప్పినా వారికి కొమ్ముకాస్తోంది. మూడున్నరేళ్ల పైబడి వివేకా హత్య కేసుకు పట్టిన ఈ జగన్ గ్రహణాన్ని సీబీఐ ఎలా ఛేదిస్తుందో వేచిచూడాలని వర్ల రామయ్య అన్నారు.

## దాడులకు పాల్పడినవారిపై చర్యలేవీ?

### డీజీపీకి వర్ల రామయ్య లేఖ

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న నందిగామ రోడ్ షోపై రాళ్లు వేసిన ఘటనకు సంబంధించి టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య డీజీపీకి లేఖ రాశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల లోపాన్ని మీ దృష్టికి అనేకమార్లు తీసుకొచ్చామని గుర్తు చేశారు. ప్రత్యేకించి ప్రతిపక్ష నేతలపై అధికార పార్టీ వైసీపీ చేస్తున్న దాడులపై పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భద్రతా లోపాలకు కారణమైన అధికారులపై గానీ, దాడులకు పాల్పడినవారిపై గానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. జెడ్ ప్లస్ క్యాటగిరి భద్రతలో ఉన్న చంద్రనాయుడి ఇంటిపై 2019ఆగస్టులో డ్రోన్ కెమేరాలు ఎగురవేశారని వివరించారు. 2019నవంబరులో అమరావతి రాజధాని బస్సుయాత్రపై రాళ్లు, కర్రలు రువ్వినట్లు తెలిపారు. 2021 నవంబరులో అధికారపార్టీ ఎమ్మెల్యే ప్రతిపక్షనేత ఇంటిపై దాడికి యత్నించాడన్నారు.

తాజాగా 2022 నవంబరు 4న ఎన్టీఆర్ జిల్లా నందిగామలో పర్యటించిన చంద్రబాబు నాయుడి రోడ్ షోపై రాళ్లు వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రోడ్ షోకు ముందుగానే అనుమతులు తీసుకున్నప్పటికీ తగినంత భద్రత ఏర్పాట్లు చేయలేదని గుర్తు చేశారు. రాళ్ల దాడి ప్రణాళిక ప్రకారం జరిగిందనడానికి దాడి చేసే ముందు పవర్‌కట్ చేయడమే నిదర్శనమన్నారు. చంద్రబాబుపై వేసినరాయి ఆయన భద్రతాధికారి మధుకు తగలడంతో ఆయన గాయలపాలైనట్లు తెలిపారు. రూట్ మ్యాప్ పోలీసులకు ముందే ఇచ్చినప్పటికీ రోడ్ షో జరిగే చుట్టు ప్రక్కల ఇళ్లను ఎందుకు తనిఖీ చేయలేదని ప్రశ్నించారు.

**భద్రత కల్పనలో పోలీసుల వైఫల్యం**

ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్షనేతను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేక అధికారపార్టీగూండాలు ఇలా దాడులకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దాడికిపాల్పడిన గూండాలను రక్షించేందుకు రాయి యాత్రలోని వారే వేశారని పోలీసులు చెప్పడం దుర్మార్గమన్నారు. ప్రతిపక్ష నేతకు సరైన భద్రత కల్పించడంలో పోలీసులు వైఫల్యం చెందారని వర్ల రామయ్య డీజీపీ దృష్టికి తీసుకువెళ్లారు. పోలీసులు ఐపీసీ 120బి,332 సెక్షన్లకింద కేసునమోదు చేయకుండా 324కింద కేసునమోదు చేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. విశాఖపట్నంలో అధికారపార్టీ మంత్రులపై జరిగిన సాధారణ దాడిపై ఐపీసీ 307తో హత్యాయత్నం కేసు నమోదు చేశారు. చంద్రబాబుపై కుట్రపూరితంగా దాడి చేసి, ఒక పోలీసు అధికారికి గాయాలైనప్పటికి హత్యాయత్నం కేసు ఎందుకు నమోదు చేయ లేదని ప్రశ్నించారు. భద్రతాలోపాలకు కారణమైన డీఎస్పీ, సీఐ, ఎస్.ఐ.లను సస్పెండ్ చేయాలని, సరైన సెక్షన్లతో తిరిగి కేసునమోదు చేసి నిందితులకు శిక్ష పడేలా చూడండని డీజీపీ వర్ల రామయ్య కోరారు.

## దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి

# వారినే నట్టేట ముంచిన జగన్

- దోపిడీకి గురవుతున్న దళితులు
- ప్రభుత్వ సొమ్ము రికవరీకి అడ్డుపడుతున్న అధికారి ఎవరు?
- కంపెనీలతో వైసీపీ నేతల కుమ్మక్కు
- మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

అమరావతి, నవంబరు 8(చైతన్యరథం): దళితుల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి దళితులను నట్టేట ముంచారని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఆగ్రహంవ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... 1972వ సంవత్సరంలో రాష్ట్రంలో షెడ్యూల్ క్యాస్ట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేశారు. కాంగ్రెస్, తెలుగుదేశం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారు. ఆర్థిక స్వావలంబన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఇందు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. లక్షలాది మంది నిరుపేద దళిత కుటుంబాలను ఆదుకున్నారు. వేల కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. దీంతో స్వయం శక్తితో నిరుద్యోగులు వాళ్ళ కాళ్ళ మీద వారు నిలబడగలిగారు. ఇలాంటి తోడ్పాటును అందించిన ఘనత ఎస్సీ కార్పొరేషన్ కు ఉంది. ఎస్సీల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారు. ఎస్సీ కార్పొరేషన్‌కు తాళాలు వేసేశారు. ఇది నిజమా? కాదా? వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలి. వైసీపీ పాలనలో దళితులకు ఏం ప్రయోజనం చేకూరిందో జగన్మోహన్‌రెడ్డి సమాధానంచెప్పాలి.

### దోపిడీకి గురవుతున్న దళితులు

ఈ ప్రభుత్వంలో దళితులు దోపిడీకి గురవుతున్నారు. దళితుల సొమ్ము స్వాహా చేయడం ఎంతవరకు సమంజసం? తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పథకాలను, కార్యక్రమాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. దళారుల వద్ద ఉండిపోయిన రూ.67 కోట్లు రాబట్టడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. టీడీపీ హయాంలో జాతీయ సంస్థలైన ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ ఎఫ్ కె ఎస్ డి పి ద్వారా 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరాల్లో స్వచ్ఛ సంకల్పం పేరుతో నిధులను తెచ్చి ఆటోలు, క్లీనింగ్ మిషన్లు, ట్రాక్టర్లు, ఇన్నోవా కార్లు, ఇతియోస్ కార్లు ఇవ్వడానికి ప్రణాళికలు రూపకల్పన చేశాం. నాటి నుంచి దళితులకి అనేక సంక్షేమ పథకాలు అందించాం. తమ హయాంలో పథకాలకు ఇచ్చిన సొమ్ము కూడా వదలకుండా దోచుకుంటున్నారు. కార్పొరేషన్‌కు పవర్ ఆటోలు, మెకనైజ్డ్ డ్రెయిన్ క్లీనింగ్ మెషిన్లు, ఇన్నోవాలు, ఇతియోస్ వాహనాలు సరఫరా చేస్తామని అడ్వాన్సులు తీసుకున్న



డీలర్లను నేడు వైసీపీ ప్రభుత్వం కాపాడుతోంది. తాడేపల్లికి చెందిన వెంకటేశ్వర ట్రేడర్స్ డీలర్ అనిల్ కుమార్ రెడ్డి 7,500 పవర్ ఆటోలు సరఫరా చేస్తామని చెప్పి 77.91 కోట్లు అడ్వాన్స్ తీసుకున్నాడు. 2,500 ఆటోలు మాత్రమే సరఫరా చేశాడు. ఇంకా 19.92 కోట్లు అతని వద్దే అడ్వాన్సు ఉండిపోయింది. 280 మెకనైజేషన్ క్లీనింగ్ మిషన్లు సరఫరా చేయాల్సి ఉండగా, 209 మిషన్లు మాత్రమే సరఫరా చేశారు. రూ.9 కోట్ల 45 లక్షల రూపాయలు అతని దగ్గర నిలిచిపోయింది. 660 ట్రాక్టర్లు సరఫరా చేస్తామని చెప్పి 450 ట్రాక్టర్లు మాత్రమే సరఫరా చేశారు. రూ.12 కోట్ల 30 లక్షల అడ్వాన్స్ ఇతని వద్దే ఉండిపోయింది. ఒక్క అనిల్ కుమార్ రెడ్డి వద్ద రూ.41 కోట్ల 68 లక్షల రూపాయలు అడ్వాన్స్ రూపేణా నిలిచిపోయింది.

కావలికి చెందిన ఈగల్ సరఫరా ఎక్విప్ మెంట్ వారి వద్ద రూ.21.76 కోట్లు ఉంది. రాధామాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి వద్ద రూ.23.05 కోట్లు ఉంది. ఎంట్రాన్ ఆటో మొబైల్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి వద్ద రూ.2.93 కోట్లు ఉంది. మొత్తం ముగ్గురు డీలర్ల వద్ద రూ.67.67 కోట్ల ఎస్సీ కార్పొరేషన్ సొమ్ము ఉంది.

### కంపెనీలతో వైసీపీ నేతల కుమ్మక్కు

వైసీపీ నాయకులు కంపెనీలవారితో కుమ్మక్కై ఆ డబ్బు పంచుకుంటున్నారని తెలుస్తోంది. ఊరుకున్నారంటే దానికి అదే అర్థం. సోషల్ వెల్ఫేర్ కు ఇద్దరు మంత్రులు మారారు, ప్రయోజనం శూన్యం. సీఎం పేషీ నుంచే అవినీతి నడుస్తోంది.

ఈవిషయంలో తెలుగుదేశంపార్టీ పోరాటం చేస్తుంది. దళిత సంఘాలు, ప్రజాసంఘాలు కూడా ఈ వాస్తవాలపై దృష్టి సారించాలి. నోరు తెరచి మాట్లాడి నిజాలు నిగ్గు తేల్చాలి. దళితుల సొమ్ము రాబట్టడానికి అందరూ ఏకంకావాలి. దోషులను దండించాలి. సొమ్మంతా రికవరి చేయాలి. సీఎం పేషీ నుంచి ఒత్తిడి రావడంతోనే అభివృద్ధి కార్యక్రమాలు ఆగాయి. మంత్రులు ఉండి ప్రయోజనమేంటి? ప్రభుత్వాలు మారినా మొదలు పెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు చెప్పారు.

## ఆ అదృశ్య అధికారి ఎవరు?

ఈ సొమ్మును వైసీపీ ప్రభుత్వం ఎందుకు రికవరీ చేయడం లేదు? అధికారులు వారికి నోటీసులు పంపుతున్నా డీలర్లపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ పెద్దలు ఎందుకు కాపాడుతున్నారు?

నకిలీ బ్యాంకు గ్యారెంటీలు సమర్పించారని వారిపై ఆరోపణలు ఉన్నా కాపాడాల్సిన అవసరం ఏంటి? డీలర్లను కాపాడుతున్న ఆ అదృశ్యం అధికారి ఎవరు? దళితుల సొమ్మంటే మీకు లెక్కలేనితనంగా మారింది. ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేయడమే జగన్ రెడ్డి పనిగా పెట్టుకున్నాడు. దళితుల సొమ్మంటే జగన్ రెడ్డికి లెక్కలేదు. డీలర్ల వద్ద రూ.67 వేల కోట్ల దళితుల సొమ్ముంటే ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు. మా ప్రభుత్వ హయాంలో స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఈ-అటోలు కొనుగోలుకు టెండర్లు పిలిచాం. 2017-18, 2018-19 లో జాతీయ సఫాయి కర్మచారీ ఆర్థిక అభివృద్ధి సంస్థ, జాతీయ ఎస్సీ ఆర్థిక అభివృద్ధి సంస్థ నిధులు కేటాయించాం. 13 జిల్లాలలో 13 ఈ-ఆటో సర్వీసు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు పూణేకు చెందిన కెనటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ పవర్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ అథరైజేషన్ తో తాడేపల్లికి చెందిన వెంకటేశ్వర ట్రేడర్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాం. సరఫరాదారుల తరఫున డీలర్ అనిల్ కుమార్ రెడ్డి ఒప్పందంపై సంతకాలు చేశారు.

జాతీయం

NATIONAL NEWS

# బాలికలకు మత్తు మందిచ్చి లైంగిక దాడి

## చార్జిషీట్‌లో మురుఘా మఠాధిపతి శివమూర్తి లీలలు



బెంగుళూరు, నవంబరు 8: కర్ణాటకలోని చిత్ర దుర్గ జిల్లాకు చెందిన లింగాయత్ ధర్మకర్త, మురుగ మఠాధిపతి శివమూర్తి మురుఘా శరణారావుపై మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న ఆరోపణలతో పోలీసులు మంగళవారం చార్జిషీట్ దాఖలు చేశారు. మఠం హాస్టల్లో ఉంటున్న బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న ఆరోపణలపై సెప్టెంబరు 1న శరణారావును పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు.

శరణారావు బాలికల పట్ల అమానుషంగా ప్రవర్తిం చినట్లు పోలీసుల దాఖలు చేసిన చార్జీషీట్లో పేర్కొన్న అంశాల ద్వారా తెలుస్తోంది. బాధితుల వాంగ్మూలం, చార్జిషీట్‌లో పేర్కొన్న ఆధారాల ప్రకారం మఠంలోని హాస్టల్‌లో ఉండే మైనర్ బాలికలకు మత్తుమందు ఇచ్చి, శివమూర్తి దుర్భాషలాడేవాడు.

ఇద్దరు మైనర్ బాలికలపై శివమూర్తి శరణారావు మూడేళ్లుగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. ఆ బాధలు తట్టుకోలేక ఇద్దరు బాలికలు మఠం నుంచి పారిపోయారు. వారు ఆగస్టు 26న మైసూరులోని ఓడనాడి అనే ఎన్జీవో సంస్థని ఆశ్రయించారు. బాలల సంక్షేమ కమిటీ సహాయంతో మైసూరు పోలీస్ స్టేషన్‌లో మఠాధిపతి శరణారావుపై ఫిర్యాదు చేశారు. ఈ కేసులో హాస్టల్ వార్డెన్ రష్మీతో పాటు మరో నిందితుడు పరమశివయ్యపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు. దాదాపు అన్ని పార్టీలకు చెందిన పెద్దలు లింగాయత్ మఠాధిపతికి మద్దతుగా నిలిచారు. అయినా, సెప్టెంబరు 1న శివమూర్తిని పోలసులు అరెస్టు చేశారు. బాధితులు ముందుకు వచ్చి మఠాధిపతి అకృత్యాలను వెల్లడించాలని దర్యాప్తు అధికారులు కోరారు.

నేడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

## చంద్రచూడ్ ప్రమాణం



న్యూఢిల్లీ, నవంబరు 8: భారత సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ ధనంజయ యశ్వంత్ చంద్రచూడ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి భవన్‌లో ఉదయం 10 గంటలకు జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయిస్తారు. జస్టిస్ చంద్రచూడ్ రెండేండ్ల పాటు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అత్యంత సుదీర్ఘకాలం పనిచేసిన జస్టిస్ వైవీ చంద్రచూడ్ కుమారుడే జస్టిస్ డివై చంద్రచూడ్.

# ఇంకా 76 శాతం మంది చెల్లిస్తోంది నగదే




న్యూఢిల్లీ, నవంబరు 8: పెద్ద నోట్లను రద్దు చేసి మంగళవారానికి ఆరేళ్లు గడిచింది. అప్పటి నుంచి డిజిటల్ చెల్లింపులు ఎంత పెరిగినప్పటికీ ఇంకా దేశంలో 76 శాతం మంది నగదునే చెల్లిస్తున్నారు. 2016 నవంబరు 8 రాత్రి 8 గంటలకు అప్పటి వరకు అమలులో ఉన్న 500, 1000 రూపాయల నోట్లను రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రకటించింది. ఆ రోజు అర్థరాత్రి నుంచే పాత పెద్ద నోట్లు (రూ.1000, రూ.500) చెల్లుబాటును నిలిపివేశారు. అప్పటి నుంచి కొత్త రూ.500, రూ.2000 నోట్లను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) జారీ చేస్తోంది. అప్పటి నుంచి దేశంలో డిజిటల్ లావాదేవీలు శరవేగంగా పెరిగాయి.

ఆరేళ్ల తర్వాత డిజిటల్ చెల్లింపులు పెరిగినా, అదే స్థాయిలో నగదు చెల్లింపులు కూడా కొనసాగుతున్నాయి. ఇప్పటికీ 342 జిల్లాల్లో 76 శాతం మంది ప్రజలు చిల్లర సరుకులు, హొటల్ బిల్లులు, ఆహార డెలివరీకి నగదు చెల్లింపులే చేస్తున్నట్లు ఓ సర్వేలో తేలింది.

అత్యధిక కుటుంబాలు రోజువారీ ఖర్చులకు నగదు చెల్లింపులే జరుపుతున్నాయి. బంగారం ఆభరణాల కొనుగోలుకు కూడా నగదునే చెల్లిస్తున్నారు. కాగా, ఆర్బీఐ డేటా ప్రకారం అప్పుడు రద్దయిన పాత నోట్లలో 99 శాతానికి పైగా బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చాయి. పాత నోట్ల రద్దుతో బ్యాంకింగ్ వ్యవస్థ బయట ఉన్న రూ.3-4 లక్ల కోట్ల బ్లాక్ మనీ తుడిచిపెట్టుకుపోతుందని ఆశించారు. పాత పెద్ద నోట్ల రద్దు తర్వాత ఎంత బ్లాక్‌మనీ రికవరీ అయ్యిందనే విషయం అంచనా వేయడం కష్టమే. అయితే, 2019 ఫిబ్రవరిలో నాటి ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ తమ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల రూ.1.3 లక్షల కోట్ల నల్లధనం రికవరీ అయినట్లు ప్రకటించారు. కాగా, తానెప్పుడూ నోట్ల రద్దుకు మద్దతు ఇవ్వలేదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ తన పుస్తకంలో పేర్కొన్నారు.

ప్రజలు రూ.2000 నోటును ఇష్టపడటం లేదని, వాటిని ముద్రించడం నిలిపేస్తున్నట్లు 2019లో ఆర్బీఐ ప్రకటించింది. కానీ, రూ.500 విలువైన, రూ.2000 విలువైన నోట్లను బ్లాక్ మనీ డిపాజిట్లకు వాడుకున్నారని చాలా మంది నిపుణులు, ఆర్థికవేత్తలు నమ్ముతున్నారు.

# కార్యకర్త ఇంటికి కోటంరెడ్డి కాపలా



● నెల్లూరు నగర టీడీపీ నాయకుడిపై అక్రమ రౌడీషీట్ ... కుటుంబ సభ్యులకు పరామర్శ

**నెల్లూరు (చైతన్యరథం) నవంబరు 08:** అర్ధరాత్రి అయినా కార్యకర్త కోనం వస్తానన్న మాట నిలబెట్టుకున్నారు కోటంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (శీనయ్య). నెల్లూరు నగర టీడీపీ నాయకుడు గొడ్డేటి నాగేంద్రపై అక్రమ రౌడీషీట్ పోలీసులకు బెదరాల్సిన అవసరం లేదని, తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నెల్లూరు నగర టిడిపి నాయకుడు గొడ్డేటి నాగేంద్రపై అక్రమ రౌడీషీట్‌ను తెరవటమే కాక దాన్ని అడ్డం పెట్టుకొని మరిన్ని అక్రమ కేసులు బనాయిస్తూ పార్టీ మారమని ఒత్తిడి చేస్తూ అర్ధరాత్రులు పోలీసులను ఇళ్ల వద్దకు పంపుతున్నారు. విషయం తెలుసుకున్న నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రాత్రి 11 గంటల సమయంలో నాగేంద్ర ఇంటి వద్దకు చేరుకొని కార్యకర్త ఇంటికి కాపలాగా కూర్చున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో చర్చించి వారికి ధైర్యం చెప్పి ఎల్లవేళలా ఏ సమయంలో అయినా, ఏ సమస్య వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరు చేరిన గుమ్మఘట్ట తప్పుడు కేసు

● కుండబద్దలు సుబ్బారావుకు నోటీసులు ఇవ్వడం పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి చేయడమే : కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం (చైతన్యరథం) నవంబరు 08:** అనంతపురం జిల్లా గుమ్మఘట్ట పోలీసులు 2020 జనవరి 5న నమోదు చేసిన ఓ తప్పుడు కేసులో 'కుండబద్దలు' సుబ్బారావుకు సోమవారం నోటీసులు ఇవ్వడాన్ని పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడిగానే చూడాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూడు రాజధానుల అంశంలో అప్పట్లో ఆయన చేసిన విశ్లేషణ సమాజంలో అలజడులు సృష్టించేదిగా ఉందన్నది ఫిర్యాదు సారాంశమన్నారు. ఫిర్యాదుదారు అదేమండలం గొనబావికి చెందిన రామాంజనేయులు అనే స్టోర్ డీలరని, అతను ప్రాథమిక విద్యను కూడా పూర్తి చేయలేదన్నారు. సంతకమే అతికష్టం మీద చేసే వ్యక్తిగా తెలుస్తోందన్నారు. శివరామకృష్ణన్, బోస్టన్ కమిటీల ప్రస్తావనతో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తయారుచేయించిన ఫిర్యాదుపై పాపం అతనితో సంతకం పెట్టించినట్లున్నారన్నారు. సదరు ఫిర్యాదును స్వీకరించిన స్టేషన్ హౌస్ అధికారి హెడ్-కానిస్టేబుల్ రఘునాథరెడ్డి ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు పైగా బంధువునని చెప్పుకుంటుంటాడని తెలిపారు. దీన్నిబట్టి ఎమ్మెల్యే 'కాపు' స్క్రిప్టుపై ఓ అమాయకుడితో సంతకం పెట్టించి, అతని బంధువు హెడ్-కానిస్టేబులుతో కేసు నమోదు చేయించి, 'కుండబద్దలు' ను ముద్దాయిగా మార్చారని స్పష్టంగా అర్థమవుతోందని అభిప్రాయపడ్డారు. పనిలోపనిగా సదరు ఫిర్యాదులో తనను తమ అధినేత చంద్రబాబును కుట్ర దారులుగా చూపడం తాము ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని ప్రయత్నిస్తున్నట్లు పేర్కొనడాన్ని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పైత్యానికి పరాకాష్టగా అభివర్ణించారు. ఇలాంటి తప్పుడు ఫిర్యాదును స్వీకరించి కేసునమోదు చేసిన పోలీసులు ఫిర్యాదు ఉద్దేశంపై కనీస విచారణ జరపకుండా ఇరవై నెలల తరువాత ముద్దాయికి నోటీసులివ్వడం 'ఎద్దు ఈనిందంటే గాటన కట్టెయ్' అన్న వ్యంగ్యోక్తిని నిజం చేస్తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. విచారణ పేరుతో డయాలసిస్ పేషంటు, 70ఏళ్ల వృద్ధుడైన కుండబద్దలు సుబ్బారావును ఇబ్బంది పెట్టాలనుకోవడం సబబు కాదన్నారు. పోలీసులు ఇప్పటికైనా ఫిర్యాదులోని అంశాలపై సంతకం కూడా సరిగా చేయలేని స్టోర్ డీలరు రామాంజనేయులుకు ఉన్న అవగాహన ఏంటో మొదట విచారణ చేయాలన్నారు. అతను ఎవరి స్క్రిప్టుపై సంతకం చేశాడో తెలుసుకోవాలని, దాని వెనుక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కుట్ర ఉంటే దానిని బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

# నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి



**కోడుమూరు (చైతన్యరథం) నవంబరు 08:** రైతులకు నకిలీ పత్తి విత్తనాలు అంటగట్టిన వ్యాపారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు మండలం నందు నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో కలిపి పరిశీలించారు. ఎండకైన, వానకైన ఎన్నో కష్టాలను ఎదుర్కొని దేశానికి అన్నం పెట్టే రైతులను నకిలీ పత్తి విత్తనాలతో మోసం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గజేంద్ర గోపాల్ నాయుడు, విజయ రాఘవ రెడ్డి, మన్నన బాషా, తులసి కృష్ణ, సులేమాన్, సుమన్ కాకి, సుంకన్న, బిస్కెట్ బాషా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడాలి : బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట (చైతన్యరథం) నవంబరు :** వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బగ్గురమణమూర్తి పార్టీ శ్రేణులతో చర్చించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతంపాడాల్సిన సమయం అసన్నమైందన్నారు. జగన్‌రెడ్డి చేపడుతున్న అస్థవ్యస్థలను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిసి కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, మాజీ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సాదు చిన్నికృష్ణం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి సురవరపు తిరుపతిరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కర్‌రావు, పార్లమెంట్ బిసి కమిటీ సభ్యులు, దుంగ స్వామీ బాబు, ప్రధాన కార్యదర్శి ఇసై నాగరాజు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి

● పుంగనూరులో చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం



**పుంగనూరు (చైతన్యరథం) నవంబరు 08:** చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ నియామక కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, మండల అద్యక్షులు గువ్వల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై ప్రజలు వివరిస్తూ, ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించాలని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ పరిశీలకులు చలవతి నాయుడు, చౌడేపల్లి మండలములోని అన్ని పంచాయతీల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగుజాతికి గర్వకారణంగా నిలస్తున్న ఎన్ఆర్ఐలు

● అమెరికా తానా సభలకు హాజరైన వై.వీ.బీ



ఫిలడెల్ఫియా (చైతన్యరథం) **నవంబరు 08:** తానా కిక్ అఫ్ సభలో ఆం.ప్ర. పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్‌ను తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, కన్వీనర్ - 23వ తానా మహాసభలు రవి పొట్లూరి తదితరలు సత్కరించారు. అమెరికా దేశంలోని ఫిలడెల్ఫియా రాష్ట్రంలో ఫిలి మహానగరంలో జరిగిన 2023 "తానా " మహాసభల - కిక్ ఆఫ్ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన వై.వి.బి. రాజేంద్రప్రసాద్, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ మన్నవ సుబ్బారావు, సింగర్ గీతామాధురి, బుచ్చి రాంప్రసాద్, మూల్పూరి వెంకటేశ్వరరావులను తానా కమిటీ అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, ట్రెజరర్ రవి పొట్లూరిలు తానా వేదిక పైన ఘనంగా సత్కరతించారు. ఈ కార్యక్రమంలో తానా మాజీ అధ్యక్షులు జయ తాళ్లూరి, సతీష్ వేమన, ప్రెసిడెంట్ ఎలక్ట్ నిరంజన్ శృంగవరపు, బొబ్బా రామ్, రావుల శ్రీనాథ్, వంశి వాసిరెడ్డి, రవి మందలపు, కోయ హరీష్, కే.సీ.చేకూరి, ప్రొఫెసర్ కొడాలి నవీన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అమెరికాలోని పలువురు తానా సభ్యులు హాజరైయ్యారు. అనంతరం వై.వీ.బీ మాట్లాడుతూ... మన దేశం నుంచి అగ్రరాజ్యమైన అమెరికాకు వచ్చి తెలుగు వారు సాధిస్తున్న విజయాలు తెలుగుజాతికి గర్వకారణమని, విద్య, వైద్యం, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో తానా సంస్థ పలు రికార్డులను సృష్టించుతోందని, ఇదే ఐకమత్యంతో భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను ఇదే స్ఫూర్తితో తానా నాయకత్వం చేపట్టి మరిన్ని విజయాలను సాధించాలని రాజేంద్రప్రసాద్ ఆకాంక్షించారు.

## వైసీపీ నాయకుల్ని తరిమి కొడతాం

● తంగిరాల సౌమ్య



**నందిగామ టౌన్ (చైతన్యరథం) నవంబరు 08:** నందిగామ పట్టణంలో ఈనెల నాలుగవ తేదీ శుక్రవారం టీడీపీ జాతీయ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుపై జరిగిన రాళ్లదాడి ఘటన దోషుల్ని వెంటనే శిక్షించాలని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం టీడీపీ నేతలతో కలిసి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు స్థానిక మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... చంద్రబాబుపై దాడి దుర్మార్గమని, జగన్మోహన్‌రెడ్డి పరిపాలనతో ప్రజలంతా విసిగిపోయి రోడ్లపైకి వచ్చి ప్రతిపక్ష నాయకుడికి సంఘీభావం తెలిపారని, టీడీపీకి వస్తున్న ఆదరణను చూసే వైసీపీ నాయకులు ఓర్వలేక రాళ్లదాడికి పాల్పడ్డారని అన్నారు. ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంత వరకు పట్టించుకోలేదని, దోషులపై బెయిలబుల్ కేసులుపెట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా కేసును నీరుగార్చుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చెప్పినట్లు అధికారులు నడుచుకోవడం సిగ్గుచేటు కాదా? అని నిలదీశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో చిన్న పోస్ట్ పెడితే అరెస్టులు చేసే సీఐడీ పోలీసులు జెడ్‌ప్లస్ కేటగిరి భద్రత కలిగిన వ్యక్తిపై దాడి చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీకి బానిసత్వం చేయడం తగదని, ఘటనలో దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సౌమ్య డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు చేసే అరాచకాన్ని ఇక సహించేది లేదని వైసీపీ ముష్కర మూకల్ని తరిమికొట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సౌమ్య వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువరు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డికి వెలగపూడి రామకృష్ణబాబు సవాల్

● తాను అవినీతి చేసినట్లు నిరూపించాలని డిమాండ్



విశాఖ (చైతన్యరథం) **నవంబరు 08:** వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డికి టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సవాల్ విసిరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖలో టీడీపీ నేతలు రూ.5వేల కోట్ల భూములు అక్రమించారని, వాటిని స్వాధీనం చేసుకున్నామని విజయసాయి రెడ్డి చేసిన ట్వీట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆ భూములు ఎక్కడ అక్రమించామో విజయసాయిరెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. రూ.5 వేల కోట్ల భూములు కాదు.. కనీసం రూ. 5 కోట్ల భూమినైనా చూపించాలని సవాల్ చేస్తున్నామన్నారు. విశాఖ ఈస్ట్ పాయింట్ కాలనీలో షిర్డీసాయి ఆలయానికి తాము వస్తామని, విజయసాయి కూడా వచ్చి ప్రమాణం చేయాలన్నారు. దమ్ముంటే విజయసాయిరెడ్డి మాత్రమే రావాలన్నారు. ఎప్పుడనేది తేదీ, సమయం చెబితే... అప్పుడు తాము వస్తామని, ఛోటా నేతలను పంపొద్దన్నారు. బాబా మీద విజయసాయి ప్రమాణం చేసి నిరూపిస్తే.. తాము రాజకీయాల నుంచి తప్పు కుంటామని.. లేదంటే ఎంపీ పదవికి విజయసాయి రాజీనామా చేస్తారా? అని రామకృష్ణబాబు సవాల్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి, విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక, మద్యాన్ని అరికట్టాలి

● మాజీ మంత్రి గొల్లపల్లి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల ఆందోళన



నఖినేటివల్లి (చైతన్యరథం) నవంబరు 08: అక్రమ ఇసుకను, అక్రమ మద్యాన్ని అరికట్టాలని మాజీమంత్రి గొల్లపల్లి డిమాండ్ చేశారు. సముద్ర తీర ప్రాంతం అయిన కేశవదాసుపాలెం గ్రామంలో మాజీమంత్రి గొల్లపల్లి నారాయ్యారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలతో కలిసి పాదయాత్ర చేపట్టి ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో అక్రమ ఇసుక, అక్రమ మద్యం అమ్మకాలు యదేచ్ఛగా జరుగుతున్నాయని, అధికార పార్టీ నాయకులు ఈ రెండింటిని ప్రధాన ఆదాయ వనరులుగా ఎంచుకున్నారని గొల్లపల్లి అన్నారు. సముద్ర తీరం వెంబడి దొంగ ఇసుక త్రవకాలు వల్ల తీరప్రాంతంలో అమావాస్య, పౌర్ణమి సమయాలలో పోటు ఎక్కువగా ఉండటంవల్ల పంటపొలాలలోకి సముద్రం నీరు భారీగా వచ్చి చేరుతుందని, కారణంగా వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. ప్రభుత్వం మద్యం రేట్లు విపరీతంగా పెంచడంతో పాటు ప్రభుత్వం అమ్ముతున్న మద్యాన్ని తాగలేక ప్రజలు నాటు సారాకు అలవాటు పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి ప్రజా ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా ప్రభుత్వం ఆదాయ మార్గాలను మాత్రమే చూసుకుంటూ సామాన్య ప్రజల జీవితాలను ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా సర్వనాశనం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, బెల్లంకొండ వెంకట సత్యనారాయణ, పిండి సత్యనారాయణ, శంకరగుప్తం ముత్యం, యనుముల సత్యనారాయణ, యనుముల శ్రీధర్, పితాని సూరిబాబు, కత్రెడ్డి వీరా వెంకట సత్యనారాయణ, గానాల వెంకటేశ్వరరావు, కుంచె గంగాచలం, చెల్లుబోయిన సురేష్, యనుముల రమణ, చెల్లుబోయిన కృష్ణ వర ప్రసాద్, చెల్లుబోయిన ఎల్.ఎన్ మూర్తి, పి.వెంకటరావు, ఉండపల్లి రామ సత్యనారాయణ, పిప్పల్లా రాంబాబు, జిల్లెళ్ల శాంతరావు, చొప్పల సోల్మాన్ రాజు, చిట్టూరి పాపారావు, బెల్లంకొండ పెద్దిరాజు, పర్స పెద్దకాపు, యనుముల నారాయణ స్వామి, చెల్లుబోయిన చిన సత్యనారాయణ, ఆకన వెంకటేశ్వరరావు, పిప్పళ్ల శ్రీ రాములు, మైలా బత్తుల చిట్టిబాబు, ఈద ఉమమహేశ్వరరావు, మెండి సత్తి పండు, పాటి బాలకృష్ణ, ముస్కుడి ఏసుబాబు, శ్రీరామకృష్ణ, బెల్లంకొండ సూర్య గంగా రావు, పిప్పళ్ల నరసింహా రావు, ముసునూరు సంపత్‌రావు, పి చంద్రరావు, చెల్లుబోయిన సత్యనారాయణ, చెల్లుబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలపై బాదుడే బాదుడు : బూరుగుపల్లి



నిడదవోలు (చైతన్యరథం) నవంబరు 08: జగన్‌రెడ్డి పాలనలో సామాన్యులు బతికే పరిస్థితులు లేవని, నిత్యం ప్రజలపై ధరల భారాలు, పన్నుల బాదుడుతో పీక్కుతింటున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిడదవోలు పట్టంలోని 5వ వార్డులో చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగన సూర్యారావు, ఉండ్రాజవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ, నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : కే.ఈ శ్యామ్



పత్తికొండ (చైతన్యరథం) నవంబరు 08: వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కేఈ శ్యామ్‌కుమార్ శ్రేణులకు సూచించారు. మంగళవారం వెల్దుర్తి మండలం వెల్దుర్తి పట్టణం నందు మండల నాయకులు కార్యకర్తలతో పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కేఈ శ్యామ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగుర వేయాలని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరించుకుని కలికట్టుగా విజయం కోసం పనిచేయాలన్నారు. త్వరలో తాను చేపట్టబోయే పాదయాత్రలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూజివీడులో ఇంటింటికి ముద్దరబోయిన



నూజివీడు (చైతన్యరథం) నవంబరు 08: మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణం 1వ వార్డు ఎం.ఆర్ అప్పారావు కాలనీలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పరిపాలనను ప్రజలకు తెలియజేసి వారిలో చైతన్య నింపే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, పట్టణ టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండా శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కందుపల్లి చేన్నారావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్, వార్డ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి మోహన్‌రావు, రాష్ట్ర డ్వాక్రా అంగన్వాడీ సాధికార కమిటీ సెక్రటరీ సయ్యద్ నజీమా, గోపి, రెడ్డి శ్రీనివాసరావు, గంట శ్రీకృష్ణ, ఎస్.కే మున్నా, చామంతి వెంకటేశ్వరరావు, గంట శివ, సిద్దయ్య, ఏలూరు పార్లమెంట్ మహిళా కమిటీ సభ్యురాలు గోళ్లు దుర్గాదేవి, కౌన్సిలర్ దాసరిస్వామి, యార్లగడ్డ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, వేమూరి కృష్ణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొండా మంగయ్య, బడుగు సోమయ్య, మసిముక్కు గంగరాజు, షేక్ వజీర్, రాయి రంగారావు, కండోజి, గోళ్ళ చింతలు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తట్టుకోల్ల శివ నాగరాజు, ఐటిడిపి కోఆర్డినేటర్ గాజుల రాజేష్, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, సి రెడ్డి సత్యనారాయణ, షేక్ జిలానీ, ముళ్ళపూడి రామారావు, తురక మాణిక్యాలరావు, మరడా దుర్గారావు, తుమ్మలపల్లి అశోక్, పందెటి వెంకటేశ్వరరావు, తల్లిబోయిన కృష్ణ, తల్లిబోయిన వెంకటేష్, కల్వకొల్లు కృష్ణ, నల్లిబోయిన కోటేశ్వరరావు, తేనేటి కిరణ్, కొణతం మారయ్యబాబు, రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

## రజక సామాజిక వర్గాన్ని ఎస్సీల్లో చేర్చాలి

● విజయవాడలో దీక్ష చేపట్టిన అన్నవరపు నాగమల్లేశ్వరరావు, పలువురు సంఘీభావం




విజయవాడ (చైతన్యరథం) నవంబరు 08: రజక సామాజిక వర్గం మీద దాడులు, రజక వృత్తిలో ఉన్న మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, గ్రామ బహిష్కరణలకు జరగకుండా ఉండాలంటే రజకులను ఎస్.సి జాబితాలో చేర్చాలంటూ విజయవాడ ధర్నాచౌక్‌లో రజకనాయకుడు అన్నవరపు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా "రజకుల ఆత్మగౌరవ దీక్ష" చేపట్టారు. ఈ కార్యక్రమానికి పలువురు టీడీపీ నేతలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ... రజక సామాజిక వర్గం చేస్తున్న న్యాయ పోరాటాన్ని సందర్భానుకూలంగా పార్లమెంట్ దృష్టికి తేవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై పార్లమెంట్ వేదికగా పోరాటం చేయాలని ఎంపీ కేశినేని నానికి త్వరలోనే వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం సురభి బాలు ప్రసాద్ మాట్లాడుతూ... రజకులను ఎస్.సి జాబితాలో చేర్చాలని ఎప్పటి నుంచో ఉద్యమాలు జరుగుతున్నాయని, వారి డిమాండ్లు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఎమ్.ఎస్ బేగ్ మాట్లాడుతూ... రజకుల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో చేపట్టిన దీక్షకు తాను పూర్తి మద్దతు తెలియజేస్తున్నానని, న్యాయపరమైన డిమాండ్ల సాధనకు కృషి చేస్తున్నవారితో ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల నాయకులు కె.ఎస్.ఆర్ శర్మ మాట్లాడుతూ బిసిలలో వెనుకబడిన వారుగా ఉన్న రజకులకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలతో అండగా ఆదుకోవాలన్నారు. యాదవ సామాజికవర్గ ప్రముఖులు సొరిపల్లి వెంకట రాధాకృష్ణ మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో దాదాపు 80 సామాజిక వర్గాల ప్రజలు ఉన్నారని, ఏ సమస్య వచ్చినా ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) నాయకత్వములో ఆయన ఆలోచనా విధానంతో సమిష్టిగా ఒకరికొకరు అండగా నిలుస్తూ వస్తున్నామని, గత పది రోజుల క్రితం వాల్మీకులు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ కోసం చేపట్టిన దీక్షకు కూడా అన్ని సామాజిక వర్గాలతో కలసి మద్దతు పలికామన్నారు. నేడు రజకులు చేపట్టిన ఈ పోరాటంలో మా వంతు సహకారం రాబోయే రోజుల్లో కూడా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సామాజిక వర్గం నుండి కప్పుల గంగాధర్ రెడ్డి, కమ్మ సామాజిక వర్గం నాయకులు దనేకుల వెంకట సుబ్బారావు, బబ్బూరి శ్రీనివాస్ చౌదరి, కాపు సామాజిక వర్గ నాయకులు పల్లంటి గంగాధర్, కురాకుల కనక మల్లేశ్వరరావు, రావూరి సత్యనారాయణ, ఆళ్ళ మోహనరావు, సందక సురేష్, గంటా రాజు, మాదిగ సామాజిక వర్గం పరిసిపోగు రాజేష్, రెల్లి సామాజిక వర్గం నాయకులు వడ్డాది రమణ, శీరంశెట్టి నాగేంద్ర ,వడ్డాది సరేష్,వడ్డాది రూకేష్,పశ్చిమ రెల్లి యూత్, దళిత యువ నాయకులు నీలం మనోజ్ కుమార్, మైలపల్లి రాజు, అలగాల సురేష్, గిరిజన నాయకులు తాజనాద్ శ్రీనివాస్ నాయక్, మోహన్ నాయక్, యాదవ నాయకులు బూర కనకారవు, నమ్మి భాను ప్రకాష్,కొంగరాజు భవాని శంకర్,కొల్లి దుర్గారావు, బీసీ బొందిలి సమాజక వర్గ నాయకులు తిలక్ రామ్ సింగ్, బీసీ విశ్వ బ్రాహ్మణ యువ నాయకుడు కుప్పిలి నాగ రాజేశ్వరరావు తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డికి క్రైస్తవుల పట్ల చిత్తశుద్ధి లేదు



**కడప (చైతన్యరథం) నవంబరు 08:** కడప నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఇటే స్వామి దాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి క్రిస్టియన్లు ఎంతో నమ్మకముతో ఓటు వేసి గెలిపించారని అయితే వారికి ఎటువంటి మేలు జరగలేదని క్రిస్టియన్లకు పెళ్లి కానుక, విదేశీ విద్య, క్రిస్టియన్ మహిళలకు కుట్టు మిషన్లు, వివిధ పథకాలు రద్దు చేశారని అన్నారు. కేవలం కొంతమంది పాస్టర్లకు మాత్రమే కొద్ది నెలల పాటు లబ్ధి చేకూర్చి క్రైస్తవ జాతిని మాయ చేస్తున్నారని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో క్రిస్టియన్ సోదరులకు జెరూసలేం యాత్రలు, నూతన చర్చి కట్టడాలు, పెళ్ళికానుక, విదేశీ విద్యా, అనేక పథకాలకు నిధులు ఇచ్చి లబ్ధి చేకూర్చాయని రాబోయే రోజులలో జగన్మోహన్‌రెడ్డిని నమ్మే పరిస్థితులు లేవన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, క్రైస్తవుల అభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమని ఈటె స్వామిదాసు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు పెనుబాల శ్రీనివాసులు( ప్రేమ్ కుమార్), తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయ కుమార్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ నాయకులు వరప్రసాద్, సెలాస్టిన్, పెనుబాల వాణి, దాసరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్డీఏ చట్ట సవరణ అమానుషం : దేగల ప్రభాకర్



**గుంటూరు (చైతన్యరథం) నవంబరు 08:** సీఆర్డీఏ చట్ట సవరణతో రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసేందుకు వైసిపి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని టీడీపీ నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ ఆరోపించారు. మంగళవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ... సీఆర్డీఏ రైతులతో చేసుకున్న ఒప్పందాలను తుంగలో తొక్కిందని, రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల అభిప్రాయాన్ని సీఆర్డీఏ అధికారులు పరిగణనలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. హైకోర్టు తీర్పు ప్రకారం అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగించాలని, కానీ వైసీపీ తన రాజకీయ స్వలాభం కోసం కుల, మత, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తోందన్నారు. మూడు రాజధానుల పేరుతో వైసీపీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు. రాజకీయాలు ఏ రకంగా ఉన్నా ప్రజలు, రైతులు, సామాన్యులను ఇబ్బంది పెట్టడం మన చరిత్రలో లేదన్నారు. అటువంటి చెడు సంస్కృతికి వైకాపా కొమ్ము కాస్తోందని, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే. ఒకే రాజధానితో ముందుకు వెళ్లాలనే ఆలోచన ప్రభుత్వం చేయాలన్నారు.

# దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన

- ఉంగుటూరులో గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**ఉంగుటూరు (చైతన్యరథం) నవంబరు 08:** దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా గత మూడున్నరేళ్లగా వైసీపీ పాలన సాగుతోందని, నిత్యం ప్రజలపై భారాలు, పన్నుల మోత మోగిస్తూ ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఉంగుటూరు మండలం తల్లాపురం మరియు అప్పారావుపేట గ్రామాలలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అప్పారావుపేట, తల్లాపురం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ జగన్ చేస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలు వివరించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదల, కరెంటు చార్జీలు పెంపు, నాసిరకం మద్యం అధిక ధరలకు అమ్ముతూ ప్రజలను మోసం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఒక్క చాన్స్ అని చెప్పి ప్రజలను మోసం చేసిన జగన్... పరిపాలనకు పనికిరాడని, చెల్లిని, తల్లిని మోసం చేసిన జగన్ ఇక ప్రజలకు న్యాయం ఏమి చేస్తాడని ఎద్దేవా చేశారు. కులాలు, మతాల మధ్య తన పేటియం బ్యాచ్ ద్వారా చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బం గడుపుకొంటున్న జగన్‌రెడ్డిని ప్రజలు త్వరలోనే ఇంటికి పంపిస్తారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాతూరి విజయకుమార్, మండల తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి నల్లా ఆనంద్, భీమడోలు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సిరిబత్తిన వీర వెంకట సత్యనారాయణ, తల్లాపురం గ్రామ సర్పంచ్ పసుపులేటి నరసింహరావు, క్లస్టర్ ఇంచార్జులు ఇమ్మణీ గంగాధర రావు, కడీయాల రవిశంకర్, ఏలూరు జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు యాళ్ళ సుజీవరావు, జిల్లా తెలుగుదేశంపార్టీ సభ్యులు సిరిబత్తుల కృష్ణ మోహన్, సీనియర్ నాయకులు మందలపు సత్యన్నారాయణ, నారాయణపురం గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సప్పా వీరబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు యడ్ల ప్రసాద్, అప్పారావుపేట మాజీ సర్పంచ్ బళ్ళ రమేష్, అప్పారావుపేట పార్టీ అధ్యక్షులు పొగిరి నాగేశ్వరరావు, తోట కొండ, రాంబాబు,ఘంటా మురళీ కృష్ణ, రామాంజనేయులు, రావులపర్రు పార్టీ అధ్యక్షులు ఊటుకూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ వేరిఫికేషన్‌పై దృష్టి సారించాలి : శావల దేవదత్



**తిరువూరు (చైతన్యరథం) నవంబరు 08:** రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ నాయకులు ఓటర్ లిస్ట్ వేరిఫికేషన్‌పై దృష్టి సారించాలని శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ సూచించారు. మంగళవారం తాతకుంట్ల గ్రామంలో బూత్ కన్వీనర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. సెక్షన్ ఇన్‌ఛార్జ్‌ల నియామకాన్ని సైతం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మేడా రాజశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ నెక్కళ్ళపు శ్రీనివాసరావు, కవులూరి రాజా చంద్రమౌళి, కోలేటి రంగారావు, చిమ్మటబోయిన శ్రీనివాసరావు, కావిటి శ్రీనివాసరావు, దమ్మలపాటి మురళీకృష్ణ, బైగాని మురళీకృష్ణ, కొక్కెరగడ్డ సోమరాజు, షేక్ షైజుల్లా షరీఫ్, షేక్ సుభాని, దమ్మలపాటి సాంబశివరావు, దమ్మలపాటి రామారావు, మారబోయిన వెంకటేశ్వర రావు, గద్దల రవికుమార్, ఆకుల సత్యనారాయణ, నూక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో టీడీపీ నేతల బాదుడే బాదుడు



**పార్వతీపురం (చైతన్యరథం) నవంబరు 08:** ఎన్నికల ముందు పెంచుకుంటూ పోతా అంటే మేం ఇంకా సంక్షేమ కార్యక్రమాలు అనుకున్నామని, కానీ జగన్ అన్నది ప్రజలపై భారం పెంచడం అనే విషయం తమకు ఇప్పుడే అర్థమైందని పార్వతీపురం టీడీపీ నేతలు మండిపడ్డారు. నియోజకవర్గంలోని బిలిజిపేట మండలం, పి.చాకరాపల్లి పంచాయతీలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో ఆర్టీసీ, విద్యుత్, పెట్రోల్, నిత్యావసరాల ధరలతో పాటు పన్నుల మోతతో పేదల రక్తాన్ని జలగలా సైలెంట్‌గా లాగేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకటనాయుడు, వాడాదు రాము, పార్వతీపురం మండల ప్రధానకార్యదర్శి బోనుదేవి చంద్రమౌళి, స్థానిక గ్రామపార్టీ అధ్యక్షులు మజ్జి సత్యంనాయుడు, మజ్జి సింహాద్రినాయుడు, సాధు రాంబాబు, బాబ్జి, దూడి భాస్కరరావు, మజ్జి అప్పారావు, రామారావు, శ్రీను, పైడిరాజు, తిరుపతిస్వామి, విశ్వేశ్వరరావు, చంద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అరాచకాలు, దుర్మార్గాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

● దేవినేని ఉమామహేశ్వరరావు



సందిగామ (చైతన్యరథం) నవంబరు 08: నందిగామలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై జరిగిన దాడి పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాళ్ల దాడి చేసిన దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ తంగిరాల సౌమ్య చేపట్టిన నిరసన దీక్షను మాజీ మంత్రి దేవినేని ఉమా సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ముఖ్యమంత్రి కళ్ళల్లో పైశాచిక ఆనందం చూసేందుకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, వైసీపీ నాయకులు చేస్తున్న పనులకు తగిన మూల్యం చెల్లించుకుంటారని, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేతపై దాడి జరిగితే 324 సెక్షన్ పెడతారా? నిందితులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అనుచరులని ఫోటోలతో సహా చూపించినా ఒక్కరిని కూడా అరెస్టు చేయకపోవడం బాధాకరమన్నారు. సౌమ్య నిరాహార దీక్ష శిబిరం ముందు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు తిరుగుతుంటే పోలీసు వ్యవస్థ ఏం చేస్తుంది? అని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్య భద్రతాధికారికి తగిలిన గాయాలు, చిందిన రక్తం కంటే ఇంకేమీ సాక్ష్యాలు ఉంటాయి? అని ప్రశ్నించారు. వైసీపీ అరాచకాలు, దుర్మార్గాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖయమని, వైసీపీ ప్రభుత్వానికి ఊడిగం చేసే అధికారులకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంటు అధ్యక్షులు నెట్టెం రఘురాం, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) తదితరులు పాల్గొన్నారు.

# వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పామర్రు (చైతన్యరథం) నవంబరు 08: పామర్రు మండలం జుజ్జవరం గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు, జుజ్జవరం ఎంపీటీసీ లక్ష్మి నాంచారమ్మ, గంటయ్య, గ్రామ పార్టీ నాయకులు జన్ను శోభన్ బాబు, జోగి గంటలయ్య, జన్ను నాగ మురళి, వీరంకి చెన్నకేశవులు, మురాల కొండ, పసుపులేటి ప్రసాద్, మట్టా వెంకటేశ్వరరావు, మండవ బాలకృష్ణ, విజయలక్ష్మి, జుజ్జవరపు నాగరాజు, వీరంకి శ్రీనివాస్‌రావు, చాట్ల రమేష్, టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు కాగిత హేమంత్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి వస్తున్న మోడీని విభజన హామీలపై వైసీపీ నేతలు ప్రశ్నించగలరా? : బుద్దా నాగజదీష్



అనకాపల్లి (చైతన్యరథం) నవంబరు 08: ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను రాజకీయాలు చెయ్యొద్దని పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ చిలక పలుకులు పలకడం చూస్తే దెయ్యాల వేదాలు వల్లించిన రీతిలో ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఘాటుగా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధానికి శంకుస్థాపన చేసి సుమారు 10 వేల కోట్లుతో అభివృద్ధి చేసిన అమరావతిపై నిత్యం రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు వైసిపి నాయకులు గ్రాఫిక్స్ అని స్మశానమని భ్రమరావతిని అనేక వక్ర భాష్యాలు మాట్లాడి హేళన చేసిన మంత్రులు మోడీ శంకుస్థాపన చేసిన అమరావతిని నిర్వీర్యం చేశారని ఈరోజు ప్రధాని మోడీ పర్యటన రాజకీయం చేయొద్దని చూస్తుంటే వైసిపి ద్వంద్వ వైఖరి తేటతెల్లమవుతుందని నాగ జగదీష్ అన్నారు. రాష్ట్రానికి రావలసిన విభజన హామీలను ప్రత్యేక హెూదాను పోలవరం ప్రాజెక్టు నిధులను బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక నిధులు కేటాయింపు వాల్తేర్ డివిజన్‌తో కలిపిన విశాఖ రైల్వే జోన్ విశాఖ చెన్నై పారిశ్రామిక క్యారిడార్‌కు నిధులు విడుదల విషయం విశాఖ విజయవాడ మెట్రో లైన్ ప్రాజెక్టులను విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ రంగంలోనే అభివృద్ధి చేస్తామనే ప్రకటన తదితర అంశాల మీద నోరు మెదపని దద్దమ్మలు ప్రధాని స్వాగత సత్కారాలు చూపిస్తున్న చొరవ ఈ ప్రధాన సమస్యలపై ఎందుకు నోరు మెదపడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కేసులకు భయపడి రాష్ట్రాన్ని గాలికి వదిలేసి రాష్ట్ర అభివృద్ధికి తూట్లు పొడుస్తున్నారని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ప్రధాని స్వాగత కార్యక్రమాల్ని తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించడం లేదని రాష్ట్ర ప్రయోజనాలను విభజన హామీలను సాధించడానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నామని నాగ జగదీష్ అన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

● శ్రేణులకు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపు



రాజమండ్రి (చైతన్యరథం) నవంబరు 08: పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని కార్యకర్తలకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆదేశించారు. ఈ మేరకు స్థానిక టీడీపీ కార్యకర్తలు హుకుంపేట గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. సభ్యత్వ నమోదు నమోదుతో కలిగే ఉపయోగాలు ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్సేటి ప్రసాద్, బొప్పన నానాజీ, దుద్దుపూడి రమేష్, పెంద్యాల రామకృష్ణ, వల్లేపల్లి ప్రసాద్ చౌదరి, (బాబుకాన్) సిరికోటి సత్తిబాబు,యార్లగడ్డ వెంకన్న, కోటిపల్లి శేఖర్, ఈర్లి సతీష్, గంటల రాంబాబు, మంగర శ్రీనివాస్, ఎస్.కె రహీం, దుగ్గుదుర్తి రాంబాబు, ఈర్లి ఆదినారాయణ, దుగ్గుదుర్తి శ్రీను, కంచె నాగు, ఐటీడీపీ సభ్యులు కోరాడ వెంకటేష్, ఎం.ఎస్.ఆర్ శ్రీను, రాయుడు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి



గుంటూరు (చైతన్యరథం) నవంబరు 08: సీ.ఆర్.డీ.ఏ చట్ట సవరణను తక్షణమే ఉపసంహరించి అమరావతినే రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గుంటూరు కలెక్టరేట్ వద్ద భారత కమ్యూనిస్ట్ పార్టీ చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




పేదోడి బియ్యాన్ని సైతం పందికొక్కుల్లా
బొక్కేస్తున్న జగన్ రెడ్డి బియ్యం బకాసురులు...
'ఖతర్నాక్ కారుమూరి', 'దోపిడీకి ద్వారం..
ద్వారంపూడి'
కాకినాడ పోర్టు నుంచి బియ్యం ఎగుమతులు
2018-19 - 18.09 లక్షల టన్నులు
2021-22 - 48.26 లక్షల టన్నులు
ఈ అసాధారణ పెరుగుదల బియ్యం
బకాసురుల రేషన్ బియ్యం దోపిడీ
వల్ల కాదా?